ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 360 శుక్రవారం 27-12-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత



**హైదరాబాద్, డిసెంబర్ 26:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో కన్నుమూశారు. ఆర్థిక సంస్కరణల సూత్రధారి, యూపీఏ కూటమికి ప్రధానిగా 2004-14 మధ్య పని చేశారు. 1991లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారడంతో మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్ దవాఖానకు తరలించారు. ఆయనకు తీవ్ర అస్వస్థతతో ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందించారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న వెంటనే ఆయన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియాగాంధీ, వాయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీ హుటాహుటిన ఎయిమ్స్ దవాఖానకు చేరుకున్నారు. ప్రధాని నరేంద్రమోదీ.. మన్మోహన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఎయిమ్స్ దవాఖానకు ప్రముఖులు రానున్న నేపథ్యంలో పోలీసు భద్రత పెంచారు. కర్ణాటకలోని బెల్గాం పర్యటనలో ఉన్న లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు.

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 26:** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరపున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి

**హైదరాబాద్, డిసెంబర్ 26:** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కలసి పనిచేద్దాం రండి

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి - మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి - చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి - ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్,డిసెంబర్26:** కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు. 'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలు న్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు.

# ప్రమాదంలో మహాత్మాగాంధీ వారసత్వం

- పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్‌లపై సోనియా ధ్వజం
- రాజ్యాంగ సంస్థలను గుప్పట్లో పెట్టుకున్నారన్న ఖర్గే - బెళగావిలో సిడబ్ల్యూసి సమావేశాలు ప్రారంభం




**బెంగళూరు,డిసెంబర్26:** మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్ర్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్యం÷-ర కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు. ఇదే వేదిక నుంచి భాజపాపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగపరమైన సంస్థలను తమ గుప్పిట్లో ఉంచుకునేందుకు ఆ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. 'జవహర్‌లాల్ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, బీఆర్ అంబేద్కర్ గౌరవం కోసం చివరి శ్వాస వరకు మేమంతా పోరాడుతాం. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను భాజపా తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగా సన్నగిల్లుతోంది. ఈసీ నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళిలో మార్పుల ద్వారా కేంద్రం ఏం చేయాలను కుంటోంది..?' అని ఖర్గే ప్రశ్నించారు. వచ్చే ఏడాదిలో పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేస్తామని మల్లికార్జున ఖర్గే తెలిపారు. ఎన్నికల్లో నెగ్గేందుకు అవసరమైన నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధం చేస్తాం. కేవలం శ్రమిస్తే మాత్రమే సరిపోదు. సమయానుకూలంగా వ్యూహాలు ఉండాలి. ఒక నిర్దిష్ట మార్గం అవసరం. కొత్త నాయకత్వానికి అవకాశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు. కాగా.. బెళగావిలో 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ఖర్గే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, సిద్ధరామయ్య, డీకే శివకుమార్, భూపిందర్ హుడా, రాజీవ్ శుక్లా తదితరులు హాజరయ్యారు.

# చలితో ఉత్తరాది గజగజ

**దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం**



**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

**కేసులతో భయపెట్టలేరని విమర్శలు**

**ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టాలన్న వేముల**

**నిజామాబాద్,డిసెంబర్26:** ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ÷ూజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు. అక్రమ కేసులతో గొంతు నొక్కలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలు అమలుచేయలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని అన్నారు.

# కమ్యూనిస్టులు లేని పోరాటం లేదు

- భారత్ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు
- సిపిఐ ఆవిర్భావదినోత్సవ వేడుకలో జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి
- రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 26**
భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని విశ్రాంతి భవనం యందు అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమా బిక్షపతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరావు హాజరై వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని అప్పటి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధపోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర సిపిఐ పార్టీ అన్నారు.ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే హక్కు ఉందన్నారు. తాము నమ్ముకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా, డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్దలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శాతం ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్బంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి బి విజయ సారథి అనంతరం సిపిఐ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్,సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్,నాయకులు మండల నాయకులు గణపురం లక్ష్మణ్,వీరన్న, ఎం.వెంకన్న ఎం.యాకయ్య, ఐలయ్య,బిక్షపతి, సోమన్న చంద్రయ్య, మల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**ఇంటర్, 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతుంటే దీక్ష ఇలానే కొనసాగుతే విద్యా వ్యవస్థ కుంటుపడుద్ది**

**మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్**



**తొలి సమయం నెహ్రు సెంటర్ డిసెంబర్ 26:**
ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు దీక్ష ఇలాగే కొనసాగుతే.. విద్యా వ్యవస్థ కుంటుపడుద్దని మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ అన్నారు స్థానిక ఎమ్మార్వో సెంటర్ లో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. గత 21 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులని రెగ్యులర్ చేయాలని అన్నారు. గత మా ప్రభుత్వం రకరకాల కారణాల రీత్యా అప్పు సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయలేకపోయాం అన్నారు ఇప్పుడు మీరు ఇచ్చినటువంటి మాట ప్రకారం ఎలాంటి రాజకీయ ఉద్దేశాలకు పోకుండా రాష్ట్రంలో ఉన్న 19 వేల పైచిలుకు సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చెయ్యాలి అన్నారు అందరూ రోడ్డుమీద పడి ధర్నా చేస్తుంటే విద్య వ్యవస్థ కుంటూ పడే పరిస్థితి కనబడుతోంది అన్నారు పదో తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గరికి వస్తున్న సమయంలో రాజకీయ లకు అతీతంగా వారికి ఇచ్చిన మాట మీద ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమం లోమున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఫరీద్,రాష్ట్ర నాయకులు ఖాదర్ గూడేలి నవీన్ కుమార్ 16 కేజీబీవీల ప్రత్యేక అధికారులు మరియు వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాన్ని గౌరవించేది కోరమాండల్ ఇంటర్నేషనల్

**- కంపెనీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి - కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు**




తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 26:
రైతుల కష్టాన్ని గౌరవించి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరమాండల్ ఇంటర్నేషనల్ కోరుకుంటుంది అని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు రైతులతో ఘనంగా నిర్వహించారు గ్రోమోర్ కోరమండల్ ఉత్పత్తులు 20 20013 మరియు 1620013 కు సంబంధించి లక్కీ డ్రా కార్యక్రమం ఏర్పాటు చేశారు గెలుపొందిన విజేతలకు బుల్లెట్ వాహనం అందజేశారు.ఈ లక్కీ డ్రా లో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామనికి చెందిన మాలోతు గణేష్ అనే రైతు కి బుల్లెట్ వాహనం డ్రాలో గెలుపొందారు ఈసందర్భంగా జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ మాట్లాడుతూ...స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతుల ఉత్పాదకత మరియు శ్రేయస్సును పెంచడమే తమ లక్ష్యం . అనంతరం మాలోతు గణేష్ అనే రైతుకు సన్మానం చేసి వాహనాన్ని కంపెనీ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ చేతుల మీదగా బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమం మార్కెటింగ్ ఆఫీసర్ నరేష్,సీనియర్ అగ్రణమిస్ట్ వినోద్, డిస్ట్రిబ్యూటర్ పబ్బ శ్రీనివాస్ మహాలక్ష్మి ఎంటర్ప్రైజెస్ ఓటాయి,వెంశెట్టి సోమయ్య ముఖ్య డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవలో అంతరాయం

**అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది.

మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్

**వృద్ధున్ని ఢీ కొట్టిన ట్రాక్టర్**



**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్ 26**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ దగ్గర ఉన్న వ్యక్తిని రాళ్ళలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ వృద్ధుని ఢీకొట్టింది అక్కడ ఉన్న సమాచారం మేరకు పోలీసులు ఏ విధంగా జరిగింది అని ఎంక్వయిరీ చేసి చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ ద్వారా తరలించడం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ముసురుకు మొలుకెత్తిన వరి ధాన్యం

**అధికారుల నిర్లక్ష్యం తో భారీ నష్టం**



**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 26**
కష్ట పడి పగలనకా రాత్రనక కాయ కష్టం చేసి విత్తనాలు ఎరువులు పురుగుమందులు కొని పెట్టుబడి పెట్టి పండించిన పంటను ప్రభుత్వ మాట విని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం కొనక కొన్న కాంటా పెట్టక కాంటా పెట్టిన గోడౌన్లకు తరలించే ప్రక్రియ మొదలుకాక తొర్రూర్ అమ్మాపురం రోడ్డులో గల పిఎసిఎస్ పక్కన ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నిన్న మొన్నటి వానకు వరి మొలకలు ఎత్తి ఉన్నాయి.కొనని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసి మొలకెత్తి ఉన్నాయి. కాంటాలు నిర్వహించాలని రైతులు వారం రోజులు నుండి గగ్గో లుపెడుతున్నా కాంట పెట్టక మిల్లులకు తరలించకపోవడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొలకెత్తిన ధాన్యం

## మహబూబాబాద్‌లో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 26**



జిల్లా కార్యదర్శి విజయసారధి పార్టీ పతాక ను ఆవిష్కరణ చేశారు అనంతరం మహబూబాబాద్ లో సిపిఐ ఆద్వర్యంలో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి బి అజయ్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 26:**



మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సర్వ శిక్షా అభియాన్ దీక్షా శిబిరం లో సందర్శించారు వారి పోరాటానికి సంఘీబావం తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత తో పాటు రెగ్యులర్ చెయ్యాలన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన సలహాదారు, ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 26:**



జిల్లా కేంద్రంలోని కోర్టు సెంటర్ లో రాష్ట్ర ప్రధాన సలహా దారు, మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అధ్యక్షతన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ.. సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

## - బెళగావి సదస్సులో కాంగ్రెస్ ఫ్లెక్సీ - మండిపడ్డ బిజెపి నేతలు

**బెంగళూరు,డిసెంబర్26:** కాంగ్రెస్ మరో వివాదంలో ఇరుక్కుంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో జార్జ్ సోరోస్‌తో సంబంధాలు, రాహుల్ గాంధీ ఎంపీలను తోసివేయడం వంటి అంశాలపై బీజేపీ ఆ పార్టీని కార్నర్ చేసింది. తాజాగా కాంగ్రెస్ 'భారతదేశ మ్యాపు'ని వక్రీకరించడం వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ లేకుండా భారతదేశ మ్యాపుని పోస్టర్లుగా వేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. కర్ణాటక బెళగావిలో కాంగ్రెస్ అత్యున్నత సమావేశం సీడబ్ల్యూసీ మీటింగ్ జరుగుతోంది. మహాత్మా గాంధీ ఏఐసీసీ సమావేశానికి అధ్యక్షత వహించి శతాబ్ది గడవడంతో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనికోసం కాంగ్రెస్ పోస్టర్లను, బ్యానర్లను ప్రదర్శించింది. వీటిలో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా లేని భారతదేశ మ్యాపుని ఉంచారు. ఇప్పుడు ఇది వివాదంగా మారింది.

బీజేపీ కర్ణాటక రాష్ట్ర విభాగం ఎక్స్ వేదికగా విమర్శలు చేసింది. 'కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగంగా చిత్రీకరించడం ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా అగౌరవపరుస్తుంది' అని నిందించింది. ఇదంతా కేవలం తమ ఓటు బ్యాంకుని సంతోషపెట్టడానికే అని, ఇది సిగ్గుచేటని బీజేపీ పోస్ట్ చేసింది. బీజేపీ సీనియర్ నేత షెహజాద్ పూనావాలా ఈ వివాదంపై స్పందిస్తూ.. ఇది 'భారత్ టోడో, తుక్డే-తుక్డే' ఆలోచనల్ని నొక్కి చెబుతోందని అన్నారు.'రాహుల్ గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కావాలనుకునే ఇల్హాన్ ఒమర్‌తో సమావేశమవుతారు. సోనియా గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌కి ఇవ్వాలనే సంస్థకు సహ అధ్యక్షురాలు' అని పూనావాలా అన్నారు. పాక్ పాటలు పాడటం, పాకిస్తాన్‌కి జమ్మూ కాశ్మీర్‌ని అప్పగించడం కాంగ్రెస్ ఎజెండాగా ఉందని పూనావాలా దుయ్యబట్టారు. మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగం, ఇది భారత ముస్లింలు పాకిస్తాన్‌కి మరింత విధేయులుగా ఉన్నారని సూచిస్తోందని, కాంగ్రెస్ కొత్త ముస్లింలీగ్ అని విమర్శించారు. బెళగావిలో కాంగ్రెస్ 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై భాజపా విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది.'బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకే ఇందతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు..! తక్షణమే బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి' అంటూ సీఎం సిద్ధరామయ్యను భాజపా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా డిమాండ్ చేసింది. 'గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు. స్వార్థం, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానర్లే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి..? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా..?' అని భాజపా నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన హస్తం పార్టీ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఖండించింది. ఆ బ్యానర్లను తమ పార్టీ అధికారికంగా పెట్టింది కాదని.. ఎవరో అనుచరులు పెట్టి ఉండొచ్చు అని పేర్కొంది.

# కాంగ్రెస్‌లో సంస్థాగతంగా భారీ సంస్కరణలు

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట ప్రచార కార్యక్రమాలు

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి

**బెంగళూరు,డిసెంబర్26:** కాంగ్రెస్‌లో సంస్థాగతంగా భారీ సంస్కరణలు తీసుకురాబోతున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. వెంటనే ఈ పక్రియ మొదలవుతుందన్నారు. కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం వేణుగోపాల్ మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించినట్లు చెప్పారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట డిసెంబర్ 2024 నుంచి జనవరి 2026 వరకు ప్రజా సమస్యలపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. 2025వ సంవత్సరం పార్టీలోని ప్రతిస్థాయిలో సంస్థాగత పునరుద్ధరణ ఏడాదిగా నిలుస్తుందని చెప్పారు. పల్లెలు, పట్టణాల నుంచి 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర' పేరిట దేశవ్యాప్త ప్రజా ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌లోని కీలక ప్రాంతాల నుంచి భారత్, చైనా బలగాల ఉపసంహారణపై సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఏప్రిల్ 2020 నాటి స్థితిని పునరుద్ధరించాలనే భారత్ లక్ష్యం నెరవేరలేదని తెలిపింది. ఇది భారత్‌కు అతిపెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని వారి భద్రత, శ్రేయస్సుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకొని దేశంలో పలుచోట్ల దాడులు జరగడంపైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సామాజిక -ఆర్థిక సర్వేను వీలైనంత త్వరగా చేపట్టాలని తీర్మానించింది. దేశవ్యాప్తంగా నిత్యావసర ధరలు పెరిగిపోతున్నాయని, పేదలకు ఆర్థిక మద్దతు, మధ్యతరగతి ప్రజలకు పన్ను రాయితీలు ఇవ్వాలని సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానం చేశారు.

# చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

## - వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలి - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్26:** చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందేనని, వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జొరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ఆ వీరపుత్రులకు ఘన నివాళులర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్ దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డిసెంబరు 2022లో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు మొదటి సారిగా నిర్వహించబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు. సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌ల ధైర్యం, త్యాగాలకు నివాళి అర్పించడం జరిగిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆ రోజుకు బాలల దినోత్సవం జరుపుకోవడానికి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. మార్చాల్సిన అవసరం ఉంది.. డిసెంబర్ 26 చిల్డ్రన్ డే జరుపుకోవడానికి సరైన రోజని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

### విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**హైదరాబాద్,డిసెంబర్26:** ప్రపంచం మొత్తం 2024కి గుడ్‌బై చెప్పి.. 2025కి ఆహ్వానం పలికేందుకు సిద్ధం అవుతోంది.. అయితే, న్యూ ఇయర్ వేడుకలు జరిగే సమయంలో.. ఆయా సిటీల్లో ఎక్కడిక్కడ పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారు.. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆంక్షలు పెడుతున్నారు.. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ రూపొందిస్తున్నారు.. ఇక, న్యూ ఇయర్ వేడుకలకు సాగర నగరం వైజాగ్ ముస్తాబవుతుండగా.. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి పోలీస్ కమిషనర్ గైడ్‌లైన్స్ విడుదల చేశారు.ఇవెంట్స్ నిర్వహించాలనుకునే వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు.అయితే, అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు అర్ధరాత్రి 1 గంట వరకు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు విశాఖ పోలీస్ కమిషనర్.. ఇక, ఈవెంట్స్ నిర్వహించే వారు.. ఎంట్రీతో పాటు.. ఎగ్జిట్ పాయింట్స్ లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.

## విశాఖ ఉక్కుపై మోడీ సవతితల్లి ప్రేమ

- తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలి
- కర్నాటకపై ఉన్న ప్రేమ విశాఖపై లేదు
- పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు

**విజయవాడ,డిసెంబర్26:** విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలేనని, స్టీల్ ఎ÷-లాంట్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనేనని పిసిసిచీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. మోడీకి కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ఆంధ్రుల హక్కు మీద లేదని తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ స్టీల్ ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయని,- మోడీ సన్నిహితులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండాప్లాంట్‌ను మూసేసే కుట్ర కేంద్రం చేస్తుందన్నారు.కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ఊఆ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్ కి రూ.15వేల కోట్ల సహాయం అందించి ఆ స్టీల్ ప్లాంట్ ను బ్రతికించారని అన్నారు. కేవలం 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి.. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్‌ను ఆదుకోవడానికి మనసు లేదని విమర్శించారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం ఉండే జెడిఎస్ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే..బిజెపికి ఊపిరి పోసిన టీడీపీ,- జనసేన పార్టీలు మోడకి సలాం కొడుతున్నాయని18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని,-ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కార్మికు లు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చ చేస్తున్నారని మండిపడ్డారు.-వైజాగ్ స్టీల్ కు కేంద్రం నిధులు ఇవ్వాలని.. ప్లాంట్ ను సెయిల్‌లో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు.7 మిలియన్ టన్నుల ఉత్పత్తి ప్రారంభించి.భవిష్య త్తులో 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని సూచించారు.ఇవి సాధించడం చేతకాకపోతే వెంటనే ఔఆం భాగస్వామ్యం నుంచిటీడీపీ, జనసేనలుతప్పుకోవాలని డిమాండ్ చేశారు.

## కండిషన్ బెయిల్‌పై ఉంటూ ప్రెస్‌మీట్లా

### పట్నం బెయిల్ రద్దును కోరుతాం

### ఐజీ సత్యనారాయణ అభ్యంతరం

**తొలి సమయం,వికారాబాద్,డిసెంబర్26:** కండిషనల్ బెయిల్‌పై ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టడంపై ఐజీ సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి సీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడారు. విచారణను ప్రభావితం చేసే విధంగా నరేందర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టడం సరైంది కాదన్నారు. అ విషయంలో బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరతామని ఐజీ చెప్పారు. 'లగచర్లలో 230 మంది పోలీసులతో బందోబస్తుగా ఏర్పాటు చేశాం. సురేష్ పథకం ప్రకారమే కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లాడు. పోలీస్ నిఘా వైఫల్యం అనడం సరికాదు. ఫార్మా భూసేకరణ విషయంలో నరేందర్ రెడ్డిని అరెస్టు చేయలేదు. కలెక్టర్‌పై దాడి కేసులోనే అరెస్టు చేశాం. ఈ కేసులో ఎవరినీ కొట్టలేదు. అనుమానితులను మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నాం.. ఘటనతో సంబంధం లేని వారిని వదిలేశాం. ప్రెస్‌మీట్‌లో అవాస్తవాలు చెప్పడం మానేయాలి. ఏ ప్రభుత్వం కూడా రైతులకు బేడీలు వేయమని చెప్పదు. సురేష్ వాయిస్ రికార్డు మా దగ్గర ఉంది. అతనే మొత్తం ఎ÷-లాన్ చేసింది. సమయం వచ్చినప్పుడు బయటపెడతాం. పట్నం నరేందర్ రెడ్డి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పడం లేదు. నరేందర్ రెడ్డి, సురేష్.. విచారణకు సహకరించడం లేదు' అని ఐజీ తెలిపారు.

## అల్పపీడనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షం

**తొలి సమయం, హైదరాబాద్,డిసెంబర్26:** అల్పపీడనం ప్రభావంతో హైదరాబా ద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షానికి జనం తడిసి ముద్దయ్యారు. వర్షానికి తోడు చలి తీవ్రత కూడా పెరగడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

## గ్రూప్ -1అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్

**తొలి సమయం,హైదరాబాద్,డిసెంబర్26:**

గ్రూప్-1అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

### పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు

**తిరుమల,డిసెంబర్26:** భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు.

# అంబేద్కర్ ఒక చరిత్రకారుడు అపార మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి

**- అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి - అంబేద్కర్ విగ్రహ భూమి పూజలో అంబేద్కర్ నాయకులు**






**తొలి సమయం, ఎల్కతుర్తి/డిసెంబర్ 26**
ఎల్కతుర్తి మండలలో ని దామెర గ్రామంలో గురువారం గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం భూమి పూజ చేసినారు. ఈ పూజ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మేకల చేరాలు, విహెచ్ పి. రాష్ట్ర నాయకులు సాతూరి వెంకన్న తూముల సదానందం,చెప్యాల ప్రకాష్ కండే చెంద్రపాని జిల్లా నాయకులు సాతూరి రాజమౌళి డివిజన్ నాయకులు గొర్రె థామస్ మండల నాయకులు సాతూరి చంద్రమౌళి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక చరిత్రకారుడు ఒక తత్వవేత్త అని భారత రాజ్యాంగ నిర్మాత అని ప్రపంచ దేశాలు అతని రచనలను కొనియాడుతూ ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ లే కాకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఒక్కరు కృషిచేసి ఆశాయ సాధన కోసం పాటుపడాలని అన్నారు.

అన్ని కులాలకు న్యాయపరమైన సేవలను ప్రభుత్వాలు అందించాలని బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సేవలు అందించిన చరిత్ర అంబేద్కర్ ది అని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అదృష్టంగా భావించుకోవచ్చని అని ఈ సందర్భంగా అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రపు శ్రీనివాస్ తో పాటు మాజి అధ్యక్షులు సాతురి కుమార్ (లాడెన్) కాదారి జేపాల్, పోడేటి రమేష్, సాతూరి కుమార స్వామి, మంద రవీందర్ గౌడ్, గొర్రె ప్రవీణ్, మంతూర్తి శ్రీకాంత్ యాదవ్,సాతూరి సదానందం, సాతూరి శంకర్, సాతూరి శ్రీకాంత్, అల్లెపు రాజు, జి .శ్రీనివాస్ గొర్రె తిరుపతి, అంబిర్ శ్రీనివాస్, నాయకులు చల్ల రవీందర్ రెడ్డి, పిల్లల నరేందర్, గొర్రె ఆదాం, గొర్రె. మహేందర్, కదారి బిక్షపతి, కాడారి. రాజేందర్, రామ్ సింగ్, ఎడ్ల మహేందర్ రెడ్డి, మంతుర్తి సమ్మయ్య యాదవ్, బాల ఎల్లయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న బిసి ఆజాది యూత్ ఫెడరేషన్

**- సంస్థ ఆధ్వర్యంలో పూలే జ్ఞాన కేంద్రం పేరిట రాష్ట్ర స్థాయి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం.**

**- ఫ్రీ కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ - బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**




**తొలి సమయం, హుజురాబాద్, డిసెంబర్ 26**
ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మెగా ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు, ఈరోజు పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో "పూలే జ్ఞాన కేంద్రం" పేరిట ఏర్పాటు చేస్తున్న కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరించారు, బీసీ విద్యార్థుల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తిగా ఈ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జనవరి 20 తారీకు నుంచి ఈ కోచింగ్ సెంటర్ ప్రారంభమవుతుందని దరఖాస్తుల కోసం బీసీ ఆజాదీ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు కోఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారని ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న పేద బీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈ సెంటర్ ను ఏర్పాటు చేయనట్లు తెలిపారు. వివరాల కోసం 9701460698, 9852374374 లను సంప్రదించాలని కోరారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కరీం రాజు మాట్లాడుతూ ఒక ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఇంత పెద్ద కోచింగ్ సెంటర్ ఉచితంగా ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఇదే మొదటిదని దానికోసం కృషి చేస్తున్న ఉద్యమ నాయకుడు జక్కని సంజయ్ కుమార్ కు అభినందనలు తెలిపారు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ఇతర ఉద్యోగాలకు సన్నద్ధం అయ్యే ఉద్యోగార్దులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని 500 మంది యువతి యువకులకు మొదటి విడుతగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, నాయకులు సంపత్ ముదిరాజు, బీసీ రాజ్యాధికార సమితి ఉత్తర శ్రీతెలంగాణ కో ఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, వేముల రమేష్, చిర్ర సంపత్ కుమార్, పేరుమండ్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ శత వసంతాల ఆవిర్భావ దినోత్సవం



**తొలి సమయం, కరీంనగర్, డిసెంబర్ 26 :**
సిపిఐ శత వసంతాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బత్తులబాబు ఆవిష్కరించారు.

అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.ఆయన మాట్లాడుతూ సిపిఐభారతదేశంలో ఏర్పాడ్డ మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని,1925 డిసెంబర్ 26న ఏర్పడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నెన్నో సమరాలు చేసిందని,మరెన్నో త్యాగాలు చేసిందని,నాటి నుండి నేటి వరకు అమరవీరుల అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్ర జెండా 99 ఏళ్లుగా రెపరేపలాడుతూనే ఉందని,స్వాతంత్ర ఉద్యమ రణరంగ సంగ్రామంలో పలువురు విప్లవకారులు,దేశ భక్తులు కలిసి దేశ స్వాతంత్ర్యం,కమ్యూనిజం స్థాపన లక్ష్యంగా కాన్పూర్ లో సమావేశమై భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటు సభను నిర్వహించా రని,ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాలను నిర్వహించి అగ్రభాగాన నిలిచిందని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి,గులాముగా బతుకొద్దంది, గుతుప లందుకోమందని, బానిసగా బతుకొద్దంది బందూకై పేలిందని,దొరల బురుజుల చుట్టూ బరిసెలతో బరిగీసిందనీ, రజాకార్లతో నాడు రణం జేసి గెలిచిందని,ఎట్టి బతుకులను తట్టి లేపి శిస్తు కట్టబోమని కుస్తీ బట్టి నైజామును తరిమికొట్టిన రెపరెపలాడే ఎర్రజెండా ఎదిరించి పోరాడే జెండా అని,నైజాం రాజరిక వ్యవస్థను నిర్మూలించడంతో పాటు దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కి వుందని, అసమానతలు లేని సమాజ నిర్మాణ కోసం అశేష త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టుల దని,అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల నాయకులు ఒజ్జకొమురయ్య,జడల రాజేశం, ఒడ్నాల వెంకటేష్,భాషవేణి శ్రీనివాసు,నలువాల రవి,పుట్ట సంపత్,హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు బొల్ల శంకర్,అమరగొండ శ్రీకాంత్, గూళ్ళ మహేష్,వేముల రాజేందర్, చంద్రమౌళి,శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం

**వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా టిక్కెట్ల విక్రయం**

**తిరుమల,డిసెంబర్26:**
తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు.తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్లోని కమ్యూనిటీ హాల్లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు.

## తమిళనాడులో అదుపుతప్పిన శాంతిభద్రతలు

**డిఎంకెను గద్దె దించే వరకు చెప్పలు ధరించను**

**రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ**

**కోయంబత్తూర్,డిసెంబర్26:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నాయూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై అత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పిపోయాయని, దీనికి అధికార డీఎంకే ప్రభుత్వమే కారణమని భాజపా విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. అన్నామలై భీష్మ ప్రతిజ్ఞ చేశారు. డీఎంకే అధికారం కోల్పోయేంత వరకు తాను పాదరక్షలు ధరించబోనని ప్రతినబూనారు. గురువారం కోయంబత్తూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ డీఎంకే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి ఎప్పటిలాగే డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించను' అని అన్నామలై అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో చెడు అంతమైపోవాలని కోరుతూ కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు భరించి... మురుగన్‌కు మొక్కు చెల్లించుకుంటానని అన్నారు.

# ఆయుధాలు స్వాధీనం

**తొలి సమయం, చర్ల, డిసెంబర్ 26**



తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో బస్తర్ అబుజ్‌మద్ ఎన్‌కౌంటర్‌లో 303 రైఫిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రైఫిల్‌ను 33 ఏళ్ల క్రితం అంటే 1991లో మహారాష్ట్రలోని గడ్చిరోలిలో సైనికులపై దాడి చేసి నక్సలైట్లు దోచుకున్నారు. ఈ దాడిలో 10 మంది జవాన్లు వీరమరణం పొందగా, 12 మందికి పైగా సైనికులు గాయపడ్డారు. ఇప్పుడు నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ తుపాకీ రికవరీని ధృవీకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 1991లో గడ్చిరోలిలోని తుమరగుండలో మందుపాతర పేల్చేందుకు మావోయిస్టులు సైనికులను ఉచ్చులోకి నెట్టారు. వేగంగా కాల్పులు జరిగాయి. ఇందులో 10 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా, 12 మందికి పైగా సైనికులు గాయపడ్డారు. ఘటనా స్థలం నుంచి నక్సలైట్లు సైనికుల నుంచి మొత్తం 18,303 రైఫిళ్లను దోచుకున్నారు. డిసెంబర్ 12, 2024 న, దక్షిణ అబుజ్‌మద్‌లోని కలహాజా ప్రాంతంలో సైనికులు మరియు నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో సైనికులు ఎస్ జెడ్ సి ఏం సహా 7 మంది నక్సలైట్లను హతమార్చారు. ఘటనా స్థలం నుంచి మరో 303 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత నారాయణపూర్ పోలీసులు ఆయుధాల చరిత్రను ఆరా తీస్తున్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సెల్ టవర్స్



**తొలి సమయం, చర్ల,డిసెంబర్ 26**
తెలంగాణ పక్క రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ సుక్మా లోని సున్నితమైన ప్రాంతాల్లో కొత్త క్యాంపులు నిరంతరం తెరుచుకోవడంతో అభివృద్ధికి కొత్త తలుపులు తెరుచుకుంటున్నాయి.సుక్మా పోలీస్ సూపరింటెండెంట్ మిస్టర్ కిరణ్ చవాన్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా జిల్లా ప్రధాన కార్యాలయం నుండి దాదాపుగా తెగిపోయిన గ్రామాలు అభివృద్ధి చెందడం ప్రారంభించాయి. ఇప్పుడు ఇతర యువకుల మాదిరిగానే నియద్ నెలానార్ ఆధ్వర్యంలో సలాటోంగ్, బెద్రేలో జియో టవర్ స్థాపించబడింది. పెద్ద నగరాలు, సలాటోంగ్ బెద్రే యువత కూడా మెరుగైన చదువుల కోసం, మీరు మొబైల్ ద్వారా విద్యను పొందగలరు.అత్యంత సున్నిత ప్రాంతాలుగా పరిగణించబడే గ్రామస్థులు అత్యాధునిక యుగానికి అనుసంధానించబడతారు.సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ నిరంతర కృషి వల్ల నక్సలైట్ నిర్మూలనతోపాటు నియాద్ నెల్లనార్ ఆధ్వర్యంలోని అంతర్భాగం గ్రామాలకు అభివృద్ధి చేరుతోంది.

## సమ్మెతో నిలిచిన విద్యా భోదన




**తొలి సమయం, చర్ల,డిసెంబర్ 26**
చర్ల మండలంలో సర్వ శిక్షా అబియాన్ ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా పాఠశాలలో విద్యా భోదన నిలిచిపోయింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఈ నెల 10 వ తేదీ నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మె 17వ రోజుకు చేరుకుంది. కస్తూర్బా పాఠశాలలో విదులు నిర్వహించే ఉపాద్యాయులు, సిబ్బంది సర్వ శిక్షా అభియాన్ క్రిందకు రావడంతో వీరంతా విదులను బహిష్కరించి గత 17 రోజులుగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం (పాల్వంచ) కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో పాల్గొంటున్నారు. దీంతో గత 17 రోజుకుగా విద్యాభోదన నిలిచిపోయింది. కేవలం ఇద్దరు డ్యూటీ టీచర్స్ తో ఇన్నాల్లూ విద్యార్థులకు బోదించకుండా వారితో పాఠ్యాంశాలను చదివించారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించకపోవడంతో రేపటి నుండి డ్యూటీ టీచర్స్ సైతం సమ్మెకు దిగనున్నారు. ఫలితంగా పూర్తిస్థాయిలో విద్యాబోదన నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ఉపాద్యాయుల సమ్మె తమ భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్న ఆందోళన విద్యార్థులు, తల్లితండ్రులలో నెలకొంది. దీంతో గురువారం తరగతులను బహిష్కరించిన విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ప్రదాన గేటువద్ద ప్రభుత్వ విదానాలకు నిరసనగా నినాదాలు చేసారు. ప్రభుత్వం చొరవ చూపి ఉపాద్యాయుల సమస్యలను తీర్చడం ద్వారా సమ్మె ను విరమింప చేసి తమ తరగతులు సాఫీగా జరిగే విదంగా చూడాలని ప్రభుత్వానికి విద్యార్థులు విజ్ఞప్తి చేసారు.

## తాళ్లపల్లి దుర్గాప్రసాద్‌కి ఢిల్లీలో డాక్టరేట్ ప్రధానం

**బిష్ణు ప్రసాద్ చైర్ పర్సన్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం**

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు స్థానికులు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు**

**ప్రజలకు నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే నా ప్రధాన కార్యక్రమం**



**హసన్ పర్తి, డిసెంబర్ 26**
హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి దుర్గాప్రసాద్ గత ఆరు సంవత్సరాల నుండి ఈ69 న్యూస్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు ప్రజలకు నిరుపేద కుటుంబాలకు చేదోడువా దోడుగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను సామాజిక సేవలను గుర్తించి ఐకానిక్ పీస్ అండ్ ఆర్చివర్స్ వారు బీష్మ ప్రసాద్ చైర్ పర్సన్ చేతుల మీదగా ఢిల్లీలో డాక్టర్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు మరెన్నో కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని నేను చేసిన సేవలకు గుర్తించి నాకు ఈ డాక్టరేట్ అందించిన వారందరికీ రుణపడి ఉంటారని

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101